మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 353 ఆదివారం 11 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4


## కనీస వేతనాలు అందించాలి



3లో..





## ఇకనైనా ఫేక్ ప్రచారాలు


# మానుకో

### వైసీపీ పార్టీకి మంత్రి నారా లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్

- వైసీపీ హయాంలో జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు
- ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం
- జగన్‌పై మంత్రి నారా లోకేష్ ఫైర్

మన గళం, అమరావతి : ప్రభుత్వ సొమ్ముతో కుట్టుమిషన్లను కొని పసుపు రంగు వేసి అందిస్తున్నారంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ ఫైర్ అయ్యారు. ఫేక్ పార్టీ వైసీపీకి మంత్రి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీ హయాంలో జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. జనం సొమ్మును కాజేయాలనే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్యేగా లేని సమయంలో కూడా మంగళగిరి ప్రజలకు స్వయం ఉపాధికి ఆర్థిక సాయంతో చేయూతనందించానని.. అందంతా తన సొంత నిధులతో చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇకనైన ఫేక్ ప్రచారాలు మానుకో అంటూ జగన్‌పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాది మందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చాము. ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను' అని చెప్పుకొచ్చారు. 'మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022,జూన్20న

2లో..



## భారత్ ముందు

# నిలవలేం

### పాక్ క్రికెట్ బోర్డు మాజీ ఛైర్మన్ ఆవేదన

మన గళం డెస్క్ : భారత్ తో పోలిస్తే పాకిస్థాన్ ఆర్థికంగా, అంతర్జాతీయంగా అత్యంత బలహీన స్థితిలో ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ ముందు నిలబడలేని దుస్థితి నెలకొందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మాజీ ఛైర్మన్ నజామ్ సేథి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం భారత్,

2లో..

## త్వరలోనే భద్రతా

# దళాలకు రోబో



- సైనిక కార్యకలాపాల కోసం డీఆర్‌డీఓ హ్యూమనాయిడ్ రోబో రూపకల్పన
- ప్రమాదకర పరిస్థితుల్లో సైనికులకు ప్రత్యామ్నాయంగా రోబోలు

2లో..

మన గళం, న్యూఢిల్లీ : భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) సరికొత్త ఆవిష్కరణ దిశగా కీలక అడుగులు వేస్తోంది. సరిహద్దుల్లోని క్లిష్టమైన సైనిక కార్యకలాపాల్లో భద్రతా





## ఆర్మీకి విరాళం అందజేసిన

# అయ్యన్నపాత్రుడు

### ఒక నెల జీతం అందించిన ఏపీ స్పీకర్

మన గళం, అమరావతి : భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఇంకా చెప్పాలంటే... ఉద్రిక్తతలు యుద్ధరూపం దాల్చాయి. పాక్ బలగాలను, వారి కుట్రలను భారత బలగాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయి. మన సైనికుల ధైర్యసాహసాలకు యావత్ దేశ ప్రజలు సెల్యూట్ చేస్తున్నారు. మరోవైపు,

2లో..

# భారత్, పాక్ మధ్య శాంతి ఒప్పందం

### సరిహద్దుల్లో శాంతి శంఖారావం




మన గళం, న్యూఢిల్లీ : శనివారం సాయంత్రం భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. భారత సైన్యం సమాధానం కారణంగా పాకిస్తాన్ ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. చివరకు అమెరికాను రాయబారం కోసం వేడుకోగా, ట్రంప్ చర్చలతో భారతదేశం కాల్పుల విరమణకు అంగీకరించింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపిన వివరాల ప్రకారం పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ ఈరోజు మధ్యాహ్నం 15:35 గంటలకు భారత కి ఫోన్ చేశారు. భారత ప్రామాణిక సమయం ప్రకారం సాయంత్రం 17.00 గంటల నుంచి భూమి, వాయు, సముద్రంపై కాల్పులు, సైనిక చర్యలను ఇరుపక్షాలు నిలిపివేయాలని ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ఒప్పందాన్ని అమలు చేయాలని ఈరోజు రెండు పార్టీలకు ఆదేశాలు అందాయన్నారు. ఈ క్రమంలో డైరెక్టర్ జనరల్ మిలిటరీ ఆపరేషన్స్ మే 12న మధ్యాహ్నం 12 గంటలకు మళ్లీ చర్చించనున్నట్లు వెల్లడించారు. కాల్పుల విరమణను ధృవీకరిస్తూ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సైతం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశం, పాకిస్తాన్ ఈరోజు

2లో..

## పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే

# అర్హతలేదు

మన గళం, హైదరాబాద్ : అమాయకుల్ని, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఇస్లాం పేరుతో పాక్ అబద్ధపు ప్రచారం చేస్తోందన్నారు.

2లో..

## వీర జవాన్ మురళీ ఫ్యామిలీకి

# బాలయ్య అండ

### జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం





మన గళం, శ్రీసత్యసాయి : ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ అసువులు బాసిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలిచారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక నెల జీతాన్ని మురళీనాయక్ కుటుంబానికి ఇస్తున్నట్లు ప్రకటించారు ఎమ్మెల్యే. ఈనెల 12న (సోమవారం) మురళీ నాయక్ స్వగ్రామానికి ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఆపై బాలయ్య

2లో..



## రైల్వేలో భారీగా

# ఉద్యోగాలు

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: దేశవ్యాప్తంగా అన్నీ రైల్వే రీజియన్లలో భారీగా కొలువుల భర్తీకి రైల్వే శాఖ గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 9,970 అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్‌పీ) పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ

2లో..

## బాణసంచా కాల్చడంపై

# నిషేధం!



మన గళం, హైదరాబాద్ : ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తీవ్ర స్థాయికి చేరాయి. ఈ ఆపరేషన్ తర్వాత పాక్ భారత్‌లోని ప్రధాన నగరాల లక్ష్యంగా ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. ఇప్పటికే భారత్ సరిహద్దు నగరాల్లో డ్రోన్లు, మిస్సైళ్లతో దాడులకు పాల్పడిన పాక్.. దేశ రాజధాని ఢిల్లీ సహా

2లో..

## పాక్ కాల్పుల్లో మరో

# జవాన్ వీరమరణం!



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ సైన్యం జరిగిన కాల్పుల్లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్

2లో..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక
జనరల్ న్యూస్
ఆదివారం
11 - 05 - 2025


# భారత్ ముందు నిలవలేం

మొదటిపేజీ తరువాయి పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి, ఆపరేషన్ సిందూర్, ఆ తర్వాత మే 9వ తేదీ రాత్రి పాకిస్థాన్ వైపు నుంచి పలు భారత నగరాలపై దాడికి జరిగిన యత్నం, దానిని భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టడం వంటి ఘటనలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌కు చెందిన ఓ టెలివిజన్ ఛానల్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొన్న నజామ్ సేథి, పాకిస్థాన్ ప్రస్తుత దుస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "మన దేశం చాలా బలహీనంగా తయారైంది. మనం ప్రస్తుతం ప్రమాదకరమైన దశలో ఉన్నాం. మన అంతర్గత పరిస్థితులు కూడా దారుణంగా ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. అమెరికా కూడా మనకు అండగా నిలబడేందుకు నిరాకరిస్తోంది. ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్‌లతో మన సంబంధాలు దెబ్బతిన్నాయి" అని నజామ్ సేథి విశ్లేషించారు. కార్యక్రమంలో యాంకర్ జోక్యం చేసుకుంటూ, భారత్ లో కూడా అంతర్గత సమస్యలు ఉన్నాయని, బంగ్లాదేశ్‌తో ఆ దేశ సంబంధాలు కూడా దెబ్బతిన్నాయని ప్రస్తావించారు. అయితే, నజామ్ సేథి ఈ వాదనను పూర్తిగా తోసిపుచ్చారు. "భారత్‌తో పోలిస్తే బంగ్లాదేశ్ చాలా చిన్న దేశం. అంతర్జాతీయంగా భారతదేశానికి ఇప్పటికీ మంచి గుర్తింపు ఉంది. కానీ దురదృష్టవశాత్తు మనకు ఆ పరిస్థితి లేదు. ప్రస్తుత తరుణంలో విదేశీ పెట్టుబడులన్నీ భారత్ కే వెళుతున్నాయి. అరబ్ ప్రపంచం మొత్తం భారత్‌కే మద్దతుగా నిలుస్తోంది. సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు భారత్‌తో బిలియన్ డాలర్ల కొద్దీ పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. భారతదేశం ఏమాత్రం ఒంటరి కాదు, కానీ పాకిస్థాన్ మాత్రం ఒంటరైపోయింది" అని సేథి అన్నారు.

# ఆర్మీకి విరాళం అందజేసిన అయ్యన్నపాత్రుడు

మొదటిపేజీ తరువాయి సైనికులకు తమ వంతు సహాయం అందించేందుకు ఎంతో మంది ముందుకు వస్తున్నారు. ఏపీ అసెంబ్లీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన నెల జీతాన్ని (రూ. 2,17,000) జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు. ఆన్ లైన్ పేమెంట్ ద్వారా ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉగ్రవాద నిర్మూలనలో మన సాయుధ బలగాలు చూపిస్తున్న ధైర్యం ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. సాయుధ దళాల కృషి ప్రజలందరిలో జాతీయ భావనను పెంపొందించాలని ఆకాంక్షించారు.

# ఇకనైనా ఫేక్ ప్రచారాలు మానుకో

మొదటిపేజీ తరువాయి ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటి వరకూ 43 బ్యాచ్‌ల్లో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023, ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచ్‌ల్లో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచ్‌ల్లో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటి వరకూ 3508 మందికి శిక్షణ పూర్ తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే...శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం. ఇకనైనా ఫేక్ ప్రచారాలు మానుకోవాలి' మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.



# త్వరలోనే భద్రతా దళాలకు రోబో

మొదటిపేజీ తరువాయి దళాలకు అండగా నిలిచేందుకు, మానవ ప్రమేయాన్ని తగ్గించి ప్రాణనష్టాన్ని నివారించే లక్ష్యంతో ఒక 'హ్యూమనాయిడ్ రోబో'ను అభివృద్ధి చేస్తున్నట్లు డీఆర్‌డీఓ ఈరోజు వెల్లడించింది. ఈ రోబో సైనికుల మాదిరి నడుస్తూ, మానవ ఆదేశాలను స్వీకరించి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయగలదు. దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసే క్రమంలో డీఆర్‌డీఓ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టింది. ప్రమాదకరమైన వాతావరణంలో, ముఖ్యంగా ఫ్రంట్‌లైన్ మిషన్లలో సైనికులు ప్రత్యక్షంగా పాల్గొనాల్సిన అవసరాన్ని తగ్గించడమే ఈ రోబో రూపకల్పన వెనుక ప్రధాన ఉద్దేశమని డీఆర్‌డీఓకు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు. మానవ సైనికులకు బదులుగా ఈ రోబోలు శత్రువుల కాల్పులను ఎదుర్కోవడం, నిఘా కార్యకలాపాలు చేపట్టడం వంటివి చేయగలవని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్న ఒక కీలక ఇంజనీర్ మాట్లాడుతూ, "ఈ హ్యూమనాయిడ్ రోబోను, ఆపరేటర్ ఇచ్చే ఆదేశాలను అర్థం చేసుకుని, వాటిని కచ్చితత్వంతో అమలు చేసేలా తీర్చిదిద్దుతున్నాం. ముఖ్యంగా అటవీ ప్రాంతాలు, కొండచరియలు వంటి కఠినమైన భూభాగాలపై కూడా సమర్థవంతంగా నడిచేలా దీని కాళ్లను రూపొందిస్తున్నాం" అని తెలిపారు. అంతర్గతంగా నిర్వహించిన కొన్ని కీలక పరీక్షల్లో ఈ రోబో ఇప్పటికే విజయవంతంగా తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని అధికారులు పేర్కొన్నారు.

# వీర జవాన్ మురళీ ఫ్యామిలీకి బాలయ్య అండ

మొదటిపేజీ తరువాయి ప్రకటించిన నగదును వారికి అందిజేయనున్నారు. మరోవైపు ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ మృతదేహం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈరోజు సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థీవదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివస్తున్నారు.




# రైల్వేలో భారీగా ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి పోస్టులకు టెన్త్, ఐటీఐ, డిప్లొమా, గ్రాడ్యుయేట్ డిగ్రీలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అయితే తొలుత ఇచ్చిన ప్రకటన మేరకు ఆన్‌లైన్ దరఖాస్తులను మే 11, 2025వ తేదీలోపు సమర్పించాల్సి ఉంది. అయితే తాజాగా దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్లు ఆర్ఆర్‌బీ ప్రకటించింది. దీంతో మే 19, 2025 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లభించింది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు గడువు తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ నోటిఫికేషన్ కింద అహ్మదాబాద్, అజ్మీర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.. రీజియన్లలో నియామకాలు చేపట్టనున్నారు. పదో తరగతితో పాటు ఐటీఐ పూర్తి చేసిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా సంబంధిత విభాగంలో మూడేళ్ల ఇంజినీరింగ్ డిప్లొమా, ఇంజినీరింగ్ డిగ్రీ చేసినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల వయోపరిమితి జులై 01, 2025 నాటికి 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల సడలింపు ఉంటుంది. దరఖాస్తు ఫీజు..ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్, మైనారిటీ, ఈబీసీ అభ్యర్థు లకు రూ.250.. జనరల్ అభ్యర్థులకు రూ.500 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది.రాత, వైద్య పరీక్షల ఆధారంగా ఉద్యోగాల ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి ప్రారంభ వేతనం నెలకు రూ.19,900తోపాటు ఇతర అలవెన్స్‌లు కూడా ఉంటాయి.




# పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హతలేదు

పాకిస్తాన్ థియరీని తాము ఎప్పుడో తిరస్కరించామని పేర్కొన్నారు. పవిత్ర మాసంలో చిన్నపిల్లల్ని, అమాయకుల్ని చంపే పాక్‌కు.. ఇస్లాం పేరు పలికే అర్హత లేదన్నారు. భారత్ వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు.. పాకిస్తాన్ దాడులు చేస్తే అంతకుమించి భారత్ దాడి చేస్తుందన్నారు. ఆ దేవుడి దయతో మనం ఈ భారత భూమిపై జన్మించామని.. ఈ భూమి కోసమే ప్రాణాలు అర్పిస్తామంటూ పేర్కొన్నారు. పాకిస్తాన్ దుశ్చర్యలను ప్రతిఒక్క భారతీయుడు తిప్పికొట్టాలని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వసలహాదారుడు షబ్బీర్ అలీతో కలిసి ఒవైసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ జర్నలిస్టులకు అవార్డులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుందని విమర్శించారు.

# బాణసంచా కాల్చడంపై నిషేధం!

మొదటిపేజీ తరువాయి దేశంలోని ప్రధాన నగరాలను టార్గెట్ చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు అలర్ట్ అయ్యారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్-పాక్ మధ్య యుద్ధ పరిస్థితులు సద్దుమణిగే వరకు హైదరాబాద్ నగరంలో బాణసంచా కాల్చడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో నగరంలో బాణసంచా కాల్చడం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోందని ఆయన అభిప్రాయ పడ్డారు. బాణసంచా శబ్దాలు సైతం పేలుళ్ల సంభవించినప్పుడు ఏర్పడే శబ్దాల వలే ఉండటంతో, ఇవి ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు దారితీయొచ్చని ఆయన భావించారు. ప్రజల్లో భయాందోళనలు తొలగించడం, శాంతిభద్రతలను కాపాడటం వంటి లక్ష్యాలతోనే సీపీ సీవీ ఆనంద్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఆంక్షలు వెంటనే అమల్లోకి వస్తాయని సీవీ ఆనంద్ తెలిపారు. పాక్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణిగే వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆయన చెప్పినట్టు తెలుస్తోంది. అయితే ఎవరైన ఈ ఆంక్షలను ఉల్లంఘించి బాణసంచా కాల్చినట్టు తెలుస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించినట్టు సమాచారం.

# భారత్, పాక్ మధ్య శాంతి ఒప్పందం

మొదటిపేజీ తరువాయి




కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయడానికి అంగీకరించాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం నిరంతరం దృఢమైన, అచంచలమైన వైఖరిని ఇలాగే కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# పాక్ కాల్పుల్లో మరో జవాన్ వీరమరణం!

మొదటిపేజీ తరువాయి మురళీనాయక్ అమరుడయ్యారు. ఇప్పుడు మరో యువ జవాన్ కూడా వీరమరణం పొందారు. జమ్మూలో పాక్ కాల్పుల్లో జవాన్ సచిన్ యాదవ్‌రావు వనాంజే (29) వీరమరణం పొందారు. సచిన్ యాదవ్‌రావు వనాంజే స్వస్థలం మహారాష్ట్ర - తెలంగాణ బార్డర్‌లోని నాందేడ్ జిల్లా తమ్లూర్. ఇవాళ స్వస్థలానికి సచిన్ యాదవ్‌రావు వనాంజే పార్థివదేహం తీసుకొచ్చే అవకాశం ఉంది. కాగా, ఈ కాల్పుల్లో ఆయనతో పాటు ఇద్దరు సాధారణ పౌరులు కూడా చనిపోయినట్లు తెలుస్తోంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం

**– ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా.బి.నవ్య**

మనగళం,కర్నూలు : ఈనెల 12 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ డా.బి.నవ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇన్చార్జ్ కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.

# కార్మికులను బానిసలుగా మార్చే కార్మిక కోడ్లను రద్దు చేయాలి

**– అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టాన్ని ఏర్పాటు చేయాలి**
**– సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, విజయ రామాంజనేయులు**




మనగళం, కర్నూలు :ఓల్డ్ సిటీ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షతన సుర్జీత్ భవన్ లో నగర అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యక్షుడు మహమూద్ మాట్లాడుతూ ఈనెల 20న కార్మిక చట్టాల కోసం, రైతుల హక్కుల కోసం, ఉద్యోగ కార్మికుల చట్టాల అమలు కోసం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు.మన దేశంలో 1990 నుండి కాంగ్రెస్ ప్రభుత్వము ప్రపంచీకరణ సరళీకరణ విధానాలు అమలు చేస్తూ మెల్లమెల్లగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసే ప్రయత్నం చేయగా 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారుల ఆస్తులు పెరిగే విధంగా ప్రభుత్వ సంస్థలను పెట్టుబడుతారులకు కారు చౌకగా అమ్మడం లేదా లీజులకి ఇవ్వడం చేస్తుందని తెలిపారు, బిజెపి ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షన్ విధానంలో మార్పులు తెస్తూ వారిని నష్టం చేసే విధానాలను అమలు చేస్తున్నందున ఉద్యోగ కార్మిక సంఘాలన్నీ పోరాటం చేస్తున్నాయి, అలాగే అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాటాలు చేస్తున్న పట్టించుకోని పరిస్థితి ఉందని గుర్తు చేశారు, సంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు విఆర్ఎస్ ను బలవంతంగా ఇప్పిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నష్టం వచ్చే విధంగా ఉద్దేశం పూర్వకంగానే నష్టం చేస్తూ నష్టాల్లో ఉందని లక్షల కోట్ల విలువ చేసే సంస్థలను 100ల కోట్లకు అమ్మడం ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శించారు, మరోపక్క మోటార్ వర్కర్స్ కార్మికులందరూ ఓలా ఉబర్ లాంటి కార్పొరేట్ సంస్థలకు పోటీలో లైట్ మోటార్ వాహనాల కార్మికులు నిలవలేక ఉన్నారని, భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అన్ని రకాల ముడి సరుకులకు ధరలు పెంచడం వలన భవనాలు కట్టించే పరిస్థితి లేక నిర్మాణ సంస్థ ఛతికల పడిందని గుర్తు చేశారు, అలాగే 2005వ సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రంలో యూపీఏ గవర్నమెంట్ అధికారంలో ఉన్నప్పుడు వామపక్ష పార్టీలు పోరాటం చేసి సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయడం వలన కార్మికులకు ఎటువంటి నష్టం జరిగినా కుటుంబాలు రోడ్డున పడటం తప్ప సంక్షేమ బోర్డు ద్వారా వారికి ఎటువంటి నష్టపరిహారం రావడంలేదని వారు తెలిపారు, గతంలో చంద్రబాబు నాయుడు యూజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరున పెద్ద ఎత్తున ప్రచారం చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచుతామని చతికలపడి మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత స్పీడ్ ఆఫ్ బిజినెస్ పేరుతో ప్రచారం చేస్తూ పెట్టుబడి దారులకు ఆదాయం పెరిగే విధంగా కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు ఇవే కాకుండా అనేక రకాల కార్మికుల హక్కులు లేకుండా చేస్తున్న బిజెపి తెలుగుదేశం కూటమి ప్రభుత్వాలు తమ పెట్టుబడిదారుల ఆదాయం పెంచే విధానాలను పక్కనపెట్టే వరకు సిఐటియు పోరాటం చేస్తుందని అందులోన భాగంగానే మే 20న సమ్మె జరుగుతుందని దాని జయప్రదం కోసం కార్మికులందరూ కలిసి రావాలని వారు పిలుపు నిచ్చారు.

# అదానికి ఆదాయం తెచ్చిపెట్టే స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

**– సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు మైమూద్ డిమాండ్**



మనగళం,కర్నూలు : సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో జోహారాపురం ఇందిరమ్మ కాలనీ ఏరియాలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు మహమూద్ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు వద్దు పెంచిన కరెంటు బిల్లును రద్దు చేయాలని కోరుతూ ఇల్లు ఇల్లు తిరిగి పోస్టర్లు అతికిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ వారితో మాట్లాడతూ రాష్ట్రాన్ని పరిపాలన చేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని స్మార్ట్ మీటర్లు ఉండటం వలన ప్రజలు నష్టపోతారని కార్పొరేట్లకు ఆదాయం పెరుగుతుందని గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులను మోసం చేసే విధంగా ఒకపక్క ఉచిత కరెంటు అని చెబుతూనే మరోపక్క ఆదాని స్మార్ట్ మీటర్లను బిగిస్తూ రైతులను మోసం చేస్తున్నాడని ప్రచారం చేసిన నారా లోకేష్ గారు వాటిని పలగొట్టమని కూడా పిలుపు ఇవ్వడం జరిగింది. అలాగే మా ప్రభుత్వం వస్తే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని కూడా రాష్ట్ర ప్రజలకు మాట ఇచ్చారని వారు గుర్తు చేశారు, కేంద్ర ప్రభుత్వ సహకారంతో గత వైసిపి ప్రభుత్వం 1750 కోట్ల రూపాయలు లంచంగా తీసుకుని స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని అమలు చేస్తూ కరెంటు బిల్లులు పెంచుకోవ దానికి చేసుకున్న దానిలో అవినీతి జరిగిందని అమెరికాలో కేసు నమోదు చేసిన వాటిని రద్దు చేయకుండా తెలుగుదేశ ప్రభుత్వం వాటిని కొనసాగిస్తూడడం దేనికి సంకేతం అన్నారు, ఈ ప్రభుత్వం వారు రైతులకే కాకుండా షాపులకు ఇండ్లకు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేయడం ఈ ప్రభుత్వము కూడా ఆదానికి ఎంతకు అమ్ముడుపోయిందని ప్రజలు అనుకుంటున్నారని గుర్తు చేశారు, అలాగే ధరలు పెరిగి ప్రజలు బతకలేని పరిస్థితిలో ఉన్న సమయంలో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ప్రజలపై ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కరెంటు బారాన్ని వేయడం దుర్మార్గమని విమర్శించారు ఈ ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేసి అవినీతిమయమైన అదాని స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ముక్తార్, భాష, అన్వర్ భాష, శిక్షావలి, అఫ్రోజు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు అందించాలి



మనగళం, కర్నూలు :నగరంలో ఇంజనీరింగ్ కార్మికులు ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు నాలుగో రోజు కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట జరిగింది సమ్మెలో పాల్గొనడం జరిగింది చాలీచాలని జీతాలతో 30 ఏళ్ల నుండి వెట్టి చాకిరి చేయించుకుంటున్న ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు హైకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పోల్చుతూ సమాన పని చేయించుకుంటున్న మాకు జీతాల విషయంలో మాత్రం అన్యాయం చేస్తున్నారని మరియు ప్రభుత్వ ఉద్యోగులని చెబుతూ ప్రభుత్వం ఇస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వృద్ధాప్య వికలాంగుల వితంతుల పింఛన్లను కూడా నిలిపివేయడం చానా అన్యాయం ఎటువంటి ఎదుగుదల లేకుండా మా పిల్లల చదువులకు ఫీజు రీంబర్స్మెంట్ అమలు చేయకపోవడం మమ్మల్ని పేదరికం లోకి నెట్టి దుర్భర జీవితానికి కారాకులవుతున్నారు 24 గంటలు నగర ప్రజలందరికీ మంచినీటిని రాత్రి పగలు సరఫరా చేస్తున్న కార్మికులను అలాగే నగరమంతా వీధిలైట్లు వెలిగిస్తున్న మరమ్మతులు నిర్వహిస్తున్నటువంటి ఎలక్ట్రీషన్లను నగరమంతా సుందరంగా ఉంచుకున్నటువంటి పార్కు కార్మికులను మరియు వాటర్ ట్యాంకర్ డ్రైవర్లు ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ పంప్ పంపు ఆపరేటర్ మరియు మరమ్మత్తులు పైప్ లైన్ లీకేజీ అండ్ ఫిట్టింగ్ వర్కు వీరి వీరి తిరుగుతూ ప్రజలకు నీళ్లు అందిస్తున్న వాళ్లు ఆపరేటర్లువిధ రకాల పనులను చేస్తున్నటువంటి పోరుగు సేవల కార్మికులను10సంవత్సరాలు సర్వీస పరిగణంలోకి తీసుకొని పర్మినెంట్ చేయాలని లేదా కనీస వేతనం టెక్నికల్ వాళ్లకు 29,200 నాన్ టెక్నికల్ వాళ్లకు 24,500 ఇవ్వాలని నాకు న్యాయం చేయని యెడల మా విధులను బహిష్కరించి పూర్తి సమ్మె లోకి వెళతామని జిల్లా అధ్యక్షుడు ఎస్ మనోహర్ మరియు నగర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగశేషులు రాష్ట్ర కోశాధికారి సుమీర్ భాష కార్మికులు అడ్డాకుల సుధాకర్ అడ్డాకుల రాజు పి వెంకటేశ్వర్లు నాగరాజు పురుషోత్తం రమేష్ బివెంకటేశ్వర్లు గంగావతి లక్ష్మీదేవి రేణుక మాధవి గంగమ్మ మరియు ఇతర కార్మికులందరూ పాల్గొన్నారు.

# జవాన్ మురళి నాయక్ కు కాంగ్రెస్ నివాళి

**– సిటీ ప్రెసిడెంట్ షేక్ జిలాని భాష**



మనగళం, కర్నూలు :వీర జవాన్ మురళి నాయక్ కు కర్నూల్ జిల్లా కాంగ్రెస్ నివాళులర్పిస్తుందని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష తెలియజేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యుద్ధంలో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటమునకు పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళు లర్పించారు. అనంతరం జిలాని భాష మాట్లాడుతూ దేశం కోసం యుద్ధ భూమిలో వీరమరణం పొందిన మురళి నాయక్ కు కాంగ్రెస్ పార్టీ తరపున ఘన నివాళులర్పిస్తుందని ఆయన మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని మురళి నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని జిలాని భాష తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు యం సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియ జేస్తున్నామని దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ కుటుంబానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని సుధాకర్ బాబు గారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఏ వెంకట సుజాత, కాంగ్రెస్ నాయకులు ఎండ్లూరి లాజరస్, షేక్ రియాజుద్దీన్, సయ్యద్ ఖాద్రీ పాష, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్ అభి నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు

# నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి చర్యలు తీసుకోండి

**– దొరపల్లిగుట్ట హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మనగళం, డోన్ : డోన్ పట్టణంలో ఈ విద్యా సంవత్సరం నుండి నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి కేంద్రీయ విద్యాలయ అధికారులను ఆదేశించారు. శనివారం డోన్ పట్టణంలో ఐటిఐ కాలేజీలో ఈ ఏడాది నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి అవసరమయ్యే తాత్కాలిక భవనాలను పరిశీలించారు. డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభానికి అనుమతులు వచ్చిన నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయ భవనాలు నిర్మాణంలో లేనందువల్ల తాత్కాలి ఏర్పాటుకు ప్రభుత్వ ఐటిఐ కాలేజీ భవనాలను కలెక్టర్ పరిశీలిస్తూ మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమయ్యే తరగతి గదులు, టాయిలెట్లు త్రాగునీటి వసతి ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. డోన్ పట్టణ సమీప ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయ శాశ్వత భవనాల నిర్మాణానికి గుర్తించిన 9.5 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత స్థలంలో విద్యుత్ స్తంభాలు, సర్వీస్ వైర్ల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

దొరపల్లిగుట్ట హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం
జిల్లా కలెక్టర్

అనంతరం డోన్ పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న దొరపల్లిగుట్టలో నిర్మించనున్న హౌసింగ్ కాలనీ కలెక్టర్ పరిశీలించారు. హౌసింగ్ కాలనీలో 1554 గృహాలు మంజూరు కాగా 766 మంది లబ్ధిదారులు గృహాలు పూర్తి చేసుకున్నారని హౌసింగ్ ఏఈ కలెక్టర్ కు నివేదించారు. గుట్టపై గృహాలు మంజూరు కావడం వల్ల త్రాగునీటి వసతి, రహదారి సౌకర్యం ఇబ్బందిగా ఉన్నట్లు కలెక్టర్ కు వివరించారు. వాటర్ గ్రిడ్ ద్వారా పైప్ లైన్ వేసి శాశ్వత ప్రాతిపదికన నీటి సరఫరా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటి వసతితో పాటు రహదారి సౌకర్యం, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మిగిలిన లబ్ధిదారులు ముందుకు వచ్చి గృహాలు నిర్మించుకునేందుకు ప్రోత్సహించాలని హౌసింగ్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డోన్ ఆర్డీవో నరసింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, తాసిల్దార్ నాగమణి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, డిప్యూటీ డిఇఓ సుధాకర్ రెడ్డి, హౌసింగ్ డిఈ కృష్ణారెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వాహీద్ హుస్సేన్



మనగళం, తాడేపల్లి :తాడేపల్లిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వాహీద్ హుస్సేన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసారు.

ఈ సందర్భంగా పార్టీని బలోపేతం చేయడంపై, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై, మరియు ముఖ్యమైన సంస్థాగత విషయాలపై చర్చించారు. పార్టీ కార్యకలాపాలు మరింత ప్రభావవంతంగా సాగేలా ఏయే సూచనలు తీసుకోవాలో అధ్యక్షుడు కీలక సూచనలు చేశారు. వాహీద్ హుస్సేన్ పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని అధ్యక్షుడికి హామీ ఇచ్చారు. పలు సమస్యలను వాహీద్ హుస్సేన్ రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకుని పోయారు.

# అమర జవాన్ మురళి నాయక్ కు నివాళి

మనగళం, కర్నూలు :ఆపరేషన్ సింధూర్ కోసం జమ్మూ కాశ్మీర్లో తెలుగు జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందారు దేశ రక్షణ సేవలందిస్తూ, పాక్ జవాన్ల తూటాలకు బలయ్యారు మరణానికి ఆవాజ్ కమిటీ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఎస్ ఏ సుభాన్,ఆవాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి ఇక్బాల్ హుస్సేన్, ఎస్ ఎం డి షరీఫ్ రాష్ట్ర కమిటీ తరఫున జోహార్లు అర్పించారు

సరిహద్దులో హోరాహోరీగా జరిగిన కల్పులో ఆయన మృతి చెందినట్లు శుక్రవారం ఉదయం ఆర్మీ క్యాంపస్ హృదయ విదారకర సమాచారాన్ని, అధికారులు సమాచారం అందించారు. ఈ వీరా జవాన్ మురళి నాయక్ మన తెలుగువాడు అవడం మన రాయలసీమ వాసి కావడం మనకెంతో గర్వకారణం అని అటువంటి వీరా జవాను శత్రువుల కాల్పులలో వీరమరణం పొందడం మనమంతా వారి కుటుంబానికి అండగా ఉండాలని మరి ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి కుటుంబానికి తోడునీడగా ఉండి వారి యొక్క బాధల భాగం పంచుకోవడమే కాకుండా వారి భవిష్యత్తు కూడా దుష్టుల పెట్టుకోవాలని ఆవాజ్ కమిటీ గా కోరారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నామని ఆవాజ్ కమిటీ పేర్కొంది.

# పత్తికొండ మండలంలో ఉన్న హొసూర్ గ్రామంలో శ్రీకృష్ణ విగ్రహం ప్రతిష్టా కార్యక్రమం

మన గళం పత్తికొండ: కర్నూలు జిల్లా పత్తికొండ మండలంలో ఉన్న హొసూర్ గ్రామంలో శ్రీకృష్ణ విగ్రహం ప్రతిష్టా కార్యక్రమం ఊరేగింపుగా జరిగినది 9/5/2025 తేదీన ఉదయం 9 గంటలకు శ్రీకృష్ణవిగ్రహం ప్రతిష్ట జరిగినది. గుడి కట్టించిన దాత మాలగొండరోషన్న గ్రామ పెద్దలు బైరాపు వీరభద్రి సీతారాముడు, మేకల ఆంజనేయ,ఇందులో భారీగా భక్తులు లో పాల్గొన్నారు. ఇందులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి అస్పరి శ్రీనివాసులు స్వామివారిని దర్శించుకున్నారు. రిటైర్డ్ ఆర్మీ సురేష్ బాబు, రిటైర్డ్ ఆర్మీ విజయ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు మరియు పత్తికొండ టౌన్ %జ×% జయ్యన్న గారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఆస్పరి శ్రీనివాసులు,%ూూ×% శివాజీ నాయక్ గారు, %ూూ×% హేమ్లా నాయక్ గారు, కానిస్టేబుల్ లక్ష్మి నారాయణ గారు, ఓంగార్డ్స్ సుంకన్న, జయ రాముడు, పాల్గొన్నారు.





# జాతీయ స్థాయి లో పథకాలు సాధించిన కర్నూలు జిల్లా క్రీడాకారులు అభినందించిన కోడుమూరు ఎమ్మెల్యే



మన గళం కోడుమూరు: మొదటి ఫెడరేషన్ నేషనల్ ఛాంపియషిప్ 2024-25, డివిజనల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, నాసిక్, మహారాష్ట్ర లో ఏప్రిల్ 25 నుండి 29 వరకు జరిగింది, ఈ పోటీలలో కర్నూలు జిల్లా క్రీడాకారులు మూడు బంగారు రెండు కాంస్య పథకాలు సాధించారు ఇందులో శ్రీ. వెంకటేశ్వర రావు గారు, జి.సుందర రాజు గారు, శ్రీనివాసులు గారు టీం పూమ్ సే విభాగం లో బంగారు పతకాలు ,%జు%. హుస్సేన్ మరియు ప్రేమ జ్యోతి పెయిర్ పూమ్ సే విభాగం లో బంగారు పతకాలు మరియు %వా%. రషీఫా, %వా%. రిహాన్ లు సబ్ జూనియర్ విభాగంలో కాంస్య పతకాలు సాధించారు. వీరిని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రత్యేకంగా అభినందించారు, ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమములో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ తైక్వాండో అనేది ఒలింపిక్ స్థాయి క్రీడా అని దీనికి అనుగుణంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మూడు శాతం క్రీడా కోటా ని అందిస్తున్నారని, తైక్వాండో క్రీడను బాల్య స్థాయి నుండి సాధన చేస్తూ విద్యార్థి దశలో సీనియర్ విభాగం లో వివిధ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని ఉజ్వల భవిష్యత్తు కు పునాది వేసుకోవాలని ఆకాక్షించారు.

ఈ కార్యక్రమానికి శ్రీ.సురేష్ గారు, బాలాజీ విలాస్ సెక్రటరీ మరియు తైక్వాండో అసోసియేషన్ అఫ్ కర్నూలు యొక్క ప్రెసిడెంట్ శ్రీ చేతన్ కుమార్ గారు, మరియు కోచ్ లు సుజన్, మహబూబ్ పాషా, ఉదయ్, వినీత్, వాణి పాల్గొన్నారు.



# సంపాదకీయం

ఉగ్రవాదానికి ఊతం.. పాకిస్తాన్ పతనం

స్వాతంత్ర్యం తర్వాత కూడా భారతదేశానికి శత్రుబాధలు తప్పలేదు. అప్పటి ఆల్ ఇండియా ముస్లింలీగ్ నాయకుడు మహ్మద్అలీ జిన్నా భారత్ నుండి ముస్లింలను వేరు చేసి ప్రత్యేక ముస్లిం దేశం కోసం ఒత్తిడి తేవడం జరిగింది. మత ప్రాతిపదికన 1947 ఆగస్టు 14 వ తేదీన ఇండియా విభజన జరిగి పాకిస్తాన్ ఏర్పడింది. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడి సుమారు 78 సంవత్సరాలు కావస్తున్నా, భారత్‌పై ఆ దేశం ఇంకా ప్రతీకారాలతో రెచ్చిపోవడం దేనికి సంకేతం? భారత్‌పాక్ మధ్య కుదిరిన సిమ్లా, లాహోర్ ఒప్పందాలు ఏమైనాయి? రక్తపాతంతో పాక్ ఇప్పటివరకు ఏం సాధించింది? తన శక్తికిమించిన ఆయుధాలను కొనుగోలుచేసి, అణ్వస్త్రాలను ప్రోదిచేసి, క్షిపణులకు పదును పెట్టి, ఉగ్రవాదులకు ప్రోత్సాహమిచ్చి, భారత ఉపఖండంలో శాంతికి విఘాతం కలిగిస్తున్న దాయాది దేశానికి ఒనగూడే ప్రయోజనమేమీ లేదు. ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయి, అంతర్గత కలహాలతో కకావికలమైన పాక్ తన పొరుగుదేశం భారత్‌తో యుద్ధం చేసి, విజయం సాధించగలదనుకోవడం భ్రమ మాత్రమే. ఉగ్రవాదుల ఏరివేతకు భారత్ తలపెట్టిన ఒక చిన్న చర్యకే పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టింది. పహల్గాం నరమేధానికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్'ను చేపట్టింది. ఉగ్రవాదులను మట్టుపెట్టడంతో భారత్ శాంతిస్తుందని అంతా భావించారు. పాకిస్తాన్ తాను చేసిన పొరపాట్లతో భారత్‌ను రెచ్చగొట్టేలా చేసింది. తత్ఫలితమే పాక్ ప్రస్తుత పరిస్థితికి కారణం. గతంలో భారత్ పాక్ మధ్య అనేక సంఘర్షణలు జరిగాయి. కొన్ని సంఘర్షణలు యుద్ధాలకు దారితీసాయి. 1947- 48 మధ్య, 1965 లోను, 1971 లోను భారత్ పాక్ మధ్య తీవ్రమైన యుద్ధాలు జరిగాయి. ఇరు దేశాల మధ్య 1999లో కార్గిల్ యుద్ధం జరిగింది. భారత్‌తో తలపడిన ప్రతిసారి పాక్ పరాజయం పాలయింది. అయినా ఈ యుద్ధాల నుండి పాక్ గుణపాఠం నేర్చుకోలేదు. పైగా చైనా అండ చూసుకుని భారత్ సమగ్రతను దెబ్బకొట్టాలని పాక్ ప్రయత్నించడం సిగ్గుచేటు. గత నెలలో పవల్గాంలో ఉగ్రవాదులు అమాయకులను మతం పేరు చెప్పి చంపడాన్ని భారత్ తీవ్రంగా పరిగణించింది. పైగా భారత్‌కు హెచ్చరికలు జారీ చేసింది. ఇందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని భారత ప్రభుత్వం ప్రతినబూనింది. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోకి చొచ్చుకుపోయిన భారత సైన్యం 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడంతో సుమారు 100 మందికి పైగా కరడుగట్టిన ఉగ్రవాదులు హతమైనారు. ఈ దాడుల్లో కరడు గట్టిన తీవ్రవాది మసూద్ అజహర్ కుటుంబ సభ్యులంతా హతులవడం, కాందహార్ విమానం హైజాక్‌లోను, పార్లమెంట్, పఠాన్‌కోట్, పుల్వామా దాడుల్లోను ప్రధాన పాత్ర పోషించిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రముఖ నాయకుడు అబ్దుల్ రవూఫ్ అజార్ హతమవడం ఉగ్రవాదుల వెన్ను లో వణుకు పుట్టించింది.

భారత్ ఇంతటి సాహసానికి ఒడిగట్టదనుకున్న పాక్ నేలవిడిచి సాము చేసింది. ఎల్ఓసి వెంబడి పాక్ కాల్పులు జరుపుతున్నది. పాక్ భారత దేశంలోని 15 నగరాలను టార్గెట్ చేసింది. నార్త్ నుంచి వెస్ట్రన్ సరిహద్దు వరకు భారత్ మిలిటరీని మట్టుపెట్టడానికి పాక్ ఆర్మీ ప్రయత్నించింది. పాక్ మిస్సైళ్ళు, డ్రోన్లు భారత్ ముందు నిలవలేకపోయాయి. భారత్ ఎయిర్ ఢిఫెన్స్ వ్యవస్థ పాక్ దాడులను తిప్పికొట్టింది. భారత్ ఎయిర్ డిఫెన్స్‌ను లక్ష్యంగా చేసుకున్న పాక్‌కు బుద్ధి చెప్పడానికి భారత్ కూడా పాక్ ఎయిర్ ఢిఫెన్స్ ను టార్గెట్ చేయడం స్వాగతించాలి. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు సంబంధించిన ఒప్పందాన్ని అప్పట్లో అమెరికా వ్యతిరేకించి, ఆంక్షలు విధించింది. ఇప్పుడు పాక్‌ను తిప్పికొట్టడానికి రష్యా ఆయుధాలు ఉపకరిస్తున్నాయి. పాక్ ఎంత ప్రమాదకరమో, భారత్‌కు రక్షణ ఎంత ముఖ్యమో అమెరికా ఇప్పటికైనా తెలుసుకోవాలి. చైనా, అమెరికాల వద్ద పాకిస్తాన్ కొనుగోలు చేసిన యుద్ధ విమానాలను భారత్ గగనతలంలోనే పేల్చేసింది. ఈ చర్యతో పాకిస్తాన్ త్రివిధ దళాలు కకావికలమైనాయి. ఎల్ఓసి వద్ద (నియంత్రణ రేఖ) ఇరుదేశాల సైన్యం మోహరించి ఉంది. భారత్ సైనికుల సాహసానికి పాక్ సైన్యం ప్రతీకార చర్యలకు దిగినా, భారత్ వ్యూహాలకు దాయాది దేశం బెంబేలెత్తిపోతున్నది. ఆపరేషన్ సిందూర్ పేరుతో జరుగుతున్న పాక్ ప్రేరిత ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమం క్రమేపీ ఇరుదేశాల మధ్య తీవ్రమైన యుద్ధానికి దారితీసే ప్రమాదముంది. పాక్ ఆర్మీ, సివిలియన్స్ జోలికి పోకుండా కేవలం ఉగ్రవాద పోస్టులను నిర్వీర్యం చేయడానికే పరిమితమైన భారత్‌ను పాక్ రెచ్చగొట్టింది. ఉగ్రవాదులతో తమకు సంబంధం లేదని వాదిస్తున్న పాక్ నాయకులు, మిలిటరీ పెద్దలు ఆపరేషన్ సిందూర్‌లో హతులైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరుకావడం, ఉగ్రవాద చర్యలకు సంఘీభావం ప్రకటించడం ద్వారా ప్రపంచం దృష్టిలో పాక్ దోషిగా నిలబడింది. ఉగ్రవాదులకు పాక్ ఇస్తున్న ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా ఇంతకంటే నిదర్శనమేముంటుంది?భారత్‌లోని పలు నగరాల ఎయిర్ ఫోర్టులను, ఎయిర్ బేస్ లను పాక్ టార్గెట్ చేసింది. యుద్ధ విమానాలతో విరుచుకుపడాలని ప్రయత్నించి, తప్పిదం చేసిన పాక్‌కు భారత్ తగిన గుణపాఠం చెప్పింది.

లాహోర్, కరాచీల్లో నిప్పుల వర్షం కురిసింది. జమ్మూకశ్మీర్, ఉద్దంపూర్‌లపై పాక్ క్షిపణి దాడులను భారత్ తిప్పికొట్టింది. లాహోర్, ఇస్లామాబాద్, కరాచీ సియాల్ కోట్‌లను భారత్ టార్గెట్ చేసింది. పాక్ ఈ నగరాలను షట్‌డౌన్ చేసింది. పాక్ ప్రధాని పారిపోయినట్లుగా, బంకర్లలో దాకున్నట్టుగా వార్తలు వెలువడుతున్నాయి. భారత్ ప్రతీకారం ఈ విధంగా ఉంటుందని ఎవరూ ఊహించలేదు. టర్కీ తప్ప ప్రపంచదేశాలేవీ పాక్‌కు మద్దతుగా నిలిచే సాహసం చేయబోవు. ఇస్లామిక్ దేశాలు సైతం పాక్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. పాక్ దుర్మార్గాలు రుచించకపోవడమే కాకుండా భారత్‌తో గల వాణిజ్య సంబంధాలు కూడా ఇందుకు కారణం కావచ్చు. చైనా ప్రత్యక్షంగా పాక్‌కు మద్దతునీయకపోయినా, పరోక్ష సహకారం అందచేస్తుందనడంలో సందేహం లేదు. భారత్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలకు పాక్ మద్దతునిస్తున్నది. ఇందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగం ఉగ్రవాదులకు స్వర్గధామంలా మారిందని భారత్ ఎప్పటి నుంచో ఐక్యరాజ్యసమితిలోను, ఇతర అంతర్జాతీయ సంస్థలకు మొరపెట్టుకుంటున్నా ప్రయోజనం లేకుండా పోయింది. జనరల్ జియా ఉల్ హక్ నుండి, ముషారఫ్ వర కు భారత్‌తో పాక్ పలు శాంతి ఒప్పందాలు చేసుకుంది. ఇరు దేశాల మధ్య సుహృద్భావం కోసం అప్పటి ప్రధాని వాజ్ పేయి లాహోర్ బస్సు యాత్ర కూడా చేపట్టారు. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. అన్ని ఒప్పందాలను పాక్ తుంగలో తొక్కింది. సరిహద్దుల వద్ద కాల్పులకు తెగబడుతూ, కవ్వింపులకు పాల్పడుతూ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులను చొప్పించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంతకాలం కశ్మీర్‌లో అలజడులు చెలరేగినా, వాస్తవాన్ని అర్థం చేసుకున్న కశ్మీర్ యువత క్రమేపీ తమ జీవితాలను బాగు చేసుకోవడానికి, ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తూ, ఉగ్రవాదం పట్ల విముఖత ప్రదర్శిస్తున్నది. కశ్మీర్‌లో టూరిజం వ్యాప్తిచెందుతూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ పరిస్థితిని అర్థం చేసుకుని, పాకిస్తానీయుల చర్యలపట్ల విసుగెత్తి భారత్‌లో ఉంటేనే తమకు మేలని కశ్మీర్ ప్రజలే కాకుండా పిఒకెలోని యువత కూడా భావిస్తున్నది. పాక్‌లోని బెలూచిస్తాన్, సింధు ప్రాంతాల ప్రజలు ఎందుకు పాకిస్తాన్‌పై తిరుగుబాటు బావుటా ఎగరేస్తున్నారో కశ్మీర్ ప్రజానీకం అవగతం చేసుకుంది. అభివృద్ధి బాటలో పయనిస్తున్న బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని ఖతం చేసి, ఎలా అరాచకాన్ని సృష్టిస్తున్నదో, పాక్ ప్రమేయంతో బంగ్లాదేశ్‌కు ఏ గతి పట్టిందో విదితమే.

# మరకతలింగం విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు పూర్తి

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి**

**- ముఖ్య అతిధిగా రానున్న డా. బ్రహ్మశ్రీ యోగానంద కృష్ణమాచార్య**



మనగళం,నంద్యాల : నంద్యాల జిల్లా ఎన్. కొత్తపల్లె గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామీ ఆలయ తృతియ వార్షికోత్సవం సందర్భంగా భారి ఏర్పాట్లు చేస్తున్నట్టు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎపి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామీ ఆలయ తృతియ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని పురాతన ఆలయాలను పునర్నిర్మాణ (జీర్ణోద్ధరణ) చేసినట్టు ఆయన చెప్పారు. గ్రామ అభివృద్ధి, గ్రామ ప్రజల, రైతు సోదరుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్. కొత్తపల్లె గ్రామ ప్రజల సంపూర్ణ సహకరంతో ఈనెల 12వ తేది నుంచి 14వ తేదీవరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ ఉత్సవాల్లో భాగంగా తమ గ్రామంలో శ్రీ మరకత లింగం, శ్రీ మధుర మీనాక్షి విగ్రహం, శ్రీ మహాదంత్వరి విగ్రహం, శ్రీ కాల భైరవ విగ్రహం, శ్రీ దక్షణామూర్తి విగ్రహం, శ్రీ దత్తాత్రేయ విగ్రహం, శ్రీ ఉషా చాయాదేవి విగ్రహం, శ్రీసూర్యనారాయణ, జంట నాగదేవత విగ్రహాలను ప్రతిష్టిన్చానున్నట్టు తులసి రెడ్డి చెప్పారు. ఈ విగ్రహ ప్రతిష్టలతో పాటు ఎన్. కొత్తపల్లె గ్రామంలోని పురాతన ఆలయాలు అయిన రామాలయం, శ్రీవెంకటేశ్వర స్వామీ ఆలయాల్లో నూతన ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తులసి రెడ్డి పేర్కొన్నారు. అలాగే, శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ తృతియ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఎన్. కొత్తపల్లె గ్రామంలోని ముఖద్వారం వద్ద శ్రీ అభయ ఆంజనేయ స్వామీ విగ్రహాన్ని ప్రతిష్ట, పాత చెన్నకేశవ స్వామీ ఆలయ ప్రాంగణంలో గణపతి, కార్తికేయ, గరుత్మంతుడు విగ్రహాలతో పాటు, కపిల గోమాతతో కూడిన గోశాల ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా బ్రహ్మం గారి ఉపాసకులు, కాలజ్ఞాన తత్వవేత్త విశ్వధర్మ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా. బ్రహ్మ యోగానంద కృష్ణమాచార్య ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొంటారని తులసి రెడ్డి తెలిపారు. మూడురోజుల పాటు జరిగే ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలల్లో ఈనెల 12వ తేది సోమవారం గణపతి, లక్ష్మి, రుద్ర, సుదర్శన, ధన్వంతరి, దత్తాత్రేయ, కాలభైరవ హోమాలు నిర్వహిస్తున్నామని తాతిరెడ్డి తులసి రెడ్డి చెప్పారు. అలాగే, 13వ తేది మంగళవారం దేవతామూర్తులకు, ధ్వజ స్థంభాలకు జలాదివాసం, అభిషేకాలు, హోమాలు, గ్రామోత్సవం తదితర పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వాహిస్తునట్టు ఆయన చెప్పారు. చివరి రోజు ఐన 14వ తేది బుధవారం మరకత లింగం తదితర విగ్రహలకు హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తునట్టు తులసి రెడ్డి తెలిపారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామీ ఆలయ తృతియ వార్షికోత్సవ కార్యక్రమాల్లో ఋత్వికులు సుధీంద్ర చార్యులు, ప్రసన్న కుమార్, సోమశేఖర్ శర్మ తదితరుల అధ్వర్యంలో జరుగుతుందని తులసి రెడ్డి చెప్పారు.

ఎన్. కొత్తపల్లె గ్రామంలో జరిగే శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామీ ఆలయ తృతియ వార్షికోత్సవం సందర్భంగా 12, 13, 14 తేదిలలో మూడురోజుల పాటు ఆలయ కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తుల



సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎపి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి చెప్పారు. మూడు రోజుల పాటు జరిగే ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలలో నంద్యాల చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకొని, విజయవంతం చెయ్యాలని తాతిరెడ్డి తులసి రెడ్డి కోరారు.

# మే 31 న జరిగే ఛలో సిద్దేశ్వరం సభను విజయవంతం చేయండి.



మనగళం, శిరివెళ్ల :ఎపి అంటే కేవలం అమరావతి, పోలవరం మాత్రమే కాదని ఇది అందరిప్రదేశ్ అని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి స్పష్టం చేశారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో మే 31 న నిర్వహిస్తున్న ప్రజా బహిరంగ సభ ప్రచార కార్యక్రమాలలో భాగంగా శిరువెల్ల మండలం యర్రగుంట్ల గ్రామంలో మండలంలోని వివిధ గ్రామాల రైతులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.యన్.రెడ్డి మాట్లాడుతూ పట్టిసీమ పూర్తయితే శ్రీశైలం నీళ్ళన్నీ రాయలసీమకే ఇస్తామన్న పాలకుల హామీ ఏమైందని ప్రశ్నించారు. అమరావతి కేంద్రంగా వేలకోట్లు ఖర్చుపెడుతున్న ప్రభుత్వం మరమ్మత్తులు నోచుకోక శిథిల విగ్రహాలుగా నిలిచిన రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.


విజయవాడలో కృష్ణానది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల రాయలసీమ సమాజం ఆగ్రహం వ్యక్తం చేస్తోందనీ...కృష్ణా నదీ జలాల నిర్వహణలో అత్యంత కీలకమైనది శ్రీశైలం ప్రాజెక్టు అనీ.. మరి కెఆర్ యంబి కర్నూలులో ఏర్పాటు చేయకపోవడంపై ప్రభుత్వానికి ఉన్న అభ్యంతారాలు ఏమిటో రాయలసీమ సమాజానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రాయలసీమలో మరమ్మత్తులకు నోచుకోక అస్తవ్యస్తంగా ఉన్న డిస్ట్రిబ్యూటరీస్, పంట కాలువల నిర్వహణ కోసం కేవలం 1500 కోట్లు కేటాయిస్తే వచ్చే ఖరీప్ సీజన్ కు పది లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరంది పదివేల కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన వస్తుందనీ ప్రభుత్వానికి అనేక రూపాలుగా నివేదించామనీ అయినా ప్రభుత్వంలో చలనం రావడం లేదని రాయలసీమ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది ఉదాహరణ కాదా అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మన సాగునీటి హక్కులు సాధించుకునే దిశగా, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా సిద్దేశ్వర అలుగు ప్రజా శంఖుస్థాపన వార్షికోత్సవం సందర్భంగా సంగమేశ్వరంలో ప్రజా బహిరంగసభను నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సమితి కార్యవర్గసభ్యులు భాస్కర్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి, కమతం జయరామిరెడ్డి, లక్ష్మీప్రసాద్, సుబ్బారెడ్డి, మోహన్, శ్రీనివాసరెడ్డి మరియు యర్రగుంట్ల, పేరూరు, వెంకటాపురం, గుంప్రమానుదిన్నె, కోటపాడు, వనికిందిన్నె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# తిరు కళ్యాణ మహోత్సవములో పాల్గొన్న కాటసాని సోదరులు

మనగళం, అవుకు :బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలోని మెట్టుపల్లె గ్రామంలో జరుగుతున్న శ్రీ భూలక్ష్మి సమేత శ్రీ చెన్నకేశవస్వామి తిరు కళ్యాణ మహోత్సవము కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి , బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## గోరంట్లలో రైతు మద్దిలేటి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె జగన్నాథం

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం కోడుమూరు మండలంలోని గోరంట్ల గ్రామంలో శుక్రవారం రైతు మద్దిలేటి అదుపుతప్పి మొక్కజొన్న పంటనూర్పిడి మిషన్ లో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.ఈ విషయం తెలుసుకున్న ఆయన శనివారం స్థానిక సీపీఐ మండల కార్యదర్శి బి రాజుతో కలిసి గోరంట్ల చేరుకొని రైతు మద్దిలేటి భౌతికకాయాన్ని సందర్శించి,పూలమాల వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులతో శుక్రవారం జరిగిన ప్రమాదంపై ఆరా తీసి కుటుంబాన్ని పరామర్శించారు,ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ ప్రమాదవశాత్తు పంట కోత మిషన్ లో పడి మృతి చెందిన మద్దిలేటి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రైతు మద్దిలేటి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల గ్రామం టిడిపి నాయకులు తిరుమల నాయుడు తదితరులు పాల్గొన్నారు



## హజ్ కమిటీ సభ్యుడు సూరి మన్సూర్ అలీ ఖాన్ కు సన్మానం

మనగళం, కర్నూలు : మన రాష్ట్రం నుండి పవిత్ర హజ్ యాత్రకు వెళ్ళే భక్తులకు సేవ చేసే అవకాశం జనాబ్ సూరి మన్సూర్ అలీ ఖాన్ కు రావడం అదృష్టమని, ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించి, భవిష్యత్తులో మరిన్ని పదవులు అందుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని వేదికపై పలువురు నేతలు ఆకాంక్షించారు.

సూరి మన్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మైనార్టీలకు సేవ చేసే అవకాశాన్ని కల్పిస్తూ, రాష్ట్ర హజ్ కమిటీలో పదవి వచ్చేందుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్, మైనార్టీలకు అండగా ఉండే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తాననీ ఈ సందర్భంగా తెలియజేశారు.

కార్యక్రమంలో రోజా దర్గా పీఠాధిపతులు, మత పెద్దలు, 48వ వార్డు టీడీపీ నాయకులు, బూత్ ఇంచార్జిలు పాల్గొని జనాబ్ సూరి మన్సూర్ అలీ ఖాన్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.

## దేశంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**– సోషల్ మీడియాలో పుకార్లను వ్యాపింప చేయొద్దు**

మనగళం, కర్నూలు :దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.

విపత్తుల నిర్వహణ శాఖ అప్రమత్తంగా ఉండడంతో పాటు ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, హెూంగార్డ్స్, పోలీస్, రెవెన్యూ, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్, సివిల్ డిఫెన్స్ సిబ్బంది, హాస్పిటల్స్ తదితర విభాగాలు అన్నీ సమన్వయంతో 24/7 పని చేయడానికి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

అవసరమైన వస్తువులు, రేషన్, మందులు, నూనె (ఇంధనం) తదితర నిత్యావసర వస్తువులను ప్రజలకు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ప్రజలను తరలించడానికి, ప్రజలను సురక్షిత ప్రదేశాలలో ఉంచడానికి తగిన జిల్లా ఆకస్మిక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు.

సోషల్ మీడియాలో అనవసరమైన పుకార్లు, ట్రోల్‌లను వ్యాపింప చేయకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ప్రజలు అనవసరమైన భయాందోళనలకు గురి కావొద్దు అని కలెక్టర్ పేర్కొన్నారు.

జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అత్యవసర పరిస్థితులు నెలకొన్న సందర్భంలో ప్రజలు ఎలా ప్రవర్తించాలి అని, ఎప్పటికప్పుడు వీడియో లు విడుదల చేస్తారని, వాటిని చూసి అవగాహన పొంది, అనుసరించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా పేలుడు పదార్థాలు కనుగొన్నట్లయితే వెంటనే పోలీస్, రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని, అలాగే ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండాలని, జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విగ్రహా ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్



మనగళం, గోస్పాడు :నంద్యాల నియోజకవర్గం గోస్పాడు గ్రామంలో నూతన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు గోస్పాడు ప్రజలను ఆ దేవుడు చల్లగా చూడాలని నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపే విధంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు నంద్యాల నియోజకవర్గం పై ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , వీరసింహారెడ్డి , వీరారెడ్డి , తేలపురి సర్పంచ్ సుధామణి , కాంట్రాక్టర్ రవి , పెద్ద ఓబుల్ పతి , మద్దిలేటి , మనోహర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు ఆయాలు నైట్ వాచ్మెన్లు పాల్గొనండి

మనగళం, కర్నూలు :మే 20న దేశవ్యాప్తంగా లేబర్ కోడులకు వ్యతిరేకంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలు మరియు పాఠశాలలో పనిచేస్తున్న నైట్ వాచ్మెన్సు పాల్గొని జయప్రదం చేయండి అని సిఐటియు జిల్లా కార్యదర్శి జే నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈరోజు కర్నూల్ నందు కార్మిక కర్షక భవన్లో మూడు సంఘాల కార్యకర్తల సమావేశం రాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్ళు కాలంలో పోరాడి సాధించుకున్న చట్టాలన్నిటిని నాలుగు లేబర్ కోడులుగా నిర్ణయించి వాటి రద్దుకు పార్లమెంట్లో తీర్మానించటం సిగ్గుచేటని 44 చట్టాల కోసం పోరాడి సాధించుకుంటామని రేపు 20న జరిగే సార్వత్రిక సమ్మె కేంద్ర ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా ఉంటుందని భవిష్యత్తులో దీర్ఘకాలిక పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు నైట్ వాచ్మెన్ల సంఘం జిల్లా కార్యదర్శి జే రాజు మధ్యాహ్న భోజన సంగం జిల్లా నాయకురాలు అంబు భాయి మాట్లాడుతూ జనవరి ఫిబ్రవరి వేతనాలు బిల్లులు రాలేదని 9 10 తరగతి లకు ?1000 మాత్రమే జీతం వేశారు 2000 రూపాయలు రాలేదని బిల్లులు రాలేదని సకాలంలో బిల్లులు రాకపోతే ఏ రకంగా పెట్టుబడులు పెట్టి విద్యార్థులకు వేడివేడి అన్నం పెట్టాలో అర్థం కాక ఆందోళనకు గురవుతున్నారని ఆయాలు నైటు వాచ్మెన్ లకు మార్చి ఏప్రిల్ బడ్జెట్ విడుదల చేయాలని వచ్చిన బడ్జెట్ వెంటనే జిల్లా ఉన్నతాధికారులు కార్మిక కార్మికుల యొక్క అకౌంట్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యలపై సోమవారం 12వ తేదీన జిల్లా కలెక్టర్ దృష్టిక వినతి పత్రాలు సమర్పించాలని సమావేశం తీర్మానించడం జరిగింది. సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు పద్మ పద్మావతి లచ్చమ్మ సుశీలమ్మ మాణిక్యమ్మ ప్రభుదాసు సరోజమ్మ ఆయాల యూనియన్ నాయకులు సుశీల తదితరులు పాల్గొన్నారు మద్దమ్మ షబానా సువార్తమ్మ సుజాత నైట్ వాచ్మెన్ల సంఘం నాయకులు విజయబాబు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నరహరి విశ్వనాధ్ రెడ్డి నియామకం

**– ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపిన నరహరి విశ్వనాధ్ రెడ్డి**

మనగళం, నంద్యాల :విధేయులకు, అనుచరులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిలు భరోసా ఇస్తారన్న వాటికీ నరహరి విశ్వనాధ్ రెడ్డికీ కేంద్ర ప్రభుత్వంలో కీలక పదవి రావడమే నిదర్శనం.

ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున నంద్యాల అసెంబ్లీ ఎన్నికలలో విజయం కోసం పని చేసిన టీడీపీ యువనేత, మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాథరెడ్డికి ఆంధ్ర ప్రదేశ్ నుంచి కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

శనివారం జారీ చేసిన ఉత్తర్వులు లలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫార్సు మేరకు ఈ కీలకమైన పదవి లభించినట్లు తెలిపారు.

నరహరి విశ్వనాథరెడ్డి తెలుగు దేశంలో వివిధ పదవులతో పాటు నంద్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కౌన్సిలర్ గా పని చేశారు. గత ఎన్నికలలో మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, బైరెడ్డి శబరిల విజయం కోసం కృషి చేశారు. నంద్యాల జిల్లా లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య వర్గీయుడు గా, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ కార్యాలయం ఇంచార్జి గా పనిచేస్తున్నారు. విశ్వనాధ్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరమ్మకు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి లకు ధన్యవాదములు తెలుపు తున్నానన్నారు. నాకు లభించిన పదవి కి న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నరహరి విశ్వనాధ్ రెడ్డి కి కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల నంద్యాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేసి మిఠాయిలు పంచిపెట్టారు.



మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# ఏ టైంలో స్నానం చేస్తే మేలు..



మనగళం, : మంచి ఆరోగ్యానికి స్నానం చాలా అవసరం. స్నానం శరీరాన్ని శుభ్రపరచడమే కాకుండా మనసును కూడా ప్రశాంతపరుస్తుంది. కానీ చాలా మంది ఉదయం స్నానం చేస్తారు. మరి కొంతమంది రాత్రిపూట స్నానం చేస్తారు. భారతీయులుగా మనం ఎక్కువగా ఉదయం స్నానం చేయడానికి ఇష్టపడతాం. ప్రతి ఒక్కరికీ ప్రతిరోజూ స్నానం చేసే అలవాటు ఉంటుంది. మంచి ఆరోగ్యానికి స్నానం చాలా అవసరం. స్నానం శరీరాన్ని శుభ్రపరచడమే కాకుండా మనసును కూడా ప్రశాంతపరుస్తుంది. కానీ చాలా మంది ఉదయం స్నానం చేస్తారు. మరి కొంతమంది రాత్రిపూట స్నానం చేస్తారు. భారతీయులుగా మనం ఎక్కువగా ఉదయం స్నానం చేయడానికి ఇష్టపడతాం. కానీ చైనా, జపాన్, కొరియా వంటి దేశాల్లో రాత్రిపూట స్నానాలు చేసే అలవాటు ఉంది. కానీ ఈ రెండింటిలో ఏది మంచిదో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? సాధారణంగా చాలా మంది సాయంత్రం లేదా రాత్రి పూట స్నానం చేస్తారు. ఇలా చేయడం వల్ల రోజులో శరీరంపై పేరుకుపోయిన టాక్సిన్స్, మురికి పూర్తిగా తొలగిపోతాయి. అలాగే, వారికి రాత్రిపూట విశ్రాంతి అవసరం కాబట్టి, బాగా నిద్రపోవడానికి ఇలా చేస్తారు. దీనివల్ల ఒత్తిడి తగ్గుతుందని చాలా మంది నమ్ముతారు. ముఖ్యంగా చైనా వంటి దేశం.. తేమతో కూడిన, ఉష్ణమండల ప్రాంతం. కాబట్టి ఇక్కడి ప్రజలకు ఎక్కువగా చెమట పడుతుంది. అందుకే వారు రాత్రిపూట స్నానాలు చేయడానికి ఇష్టపడతారు. రాత్రిపూట స్నానం చేయడం మంచిదని నిపుణులు కూడా చెబుతున్నారు. రోజంతా కష్టపడి పనిచేసిన తర్వాత స్నానం చేయడం వల్ల అలసట తగ్గి బాగా నిద్రపోతుందట. చాలా మంది ఉదయం,రాత్రి స్నానం చేస్తారు. ఆయుర్వేదంలో మాత్రం ఉదయం సూర్యోదయానికి ముందు, సాయంత్రం సూర్యాస్తమయానికి ముందు స్నానం చేయడం ఉత్తమమని చెబుతుంది. అలాగే ఆయుర్వేదం ప్రకారం మధ్యాహ్నం స్నానం చేయడం మంచిది కాదు. మధ్యాహ్నం స్నానం చేయడం వల్ల అనేక వ్యాధులు వస్తాయి. ఇది మయోసైటిస్ అనే వాపుకు సంబంధించిన వ్యాధిని కలిగిస్తుందట. మధ్యాహ్నం స్నానం చేయడం వల్ల వెన్నునొప్పి, మోకాళ్ల నొప్పులు, కంటి సమస్యలు కూడా వస్తాయని నిపుణులు అంటున్నారు. తిన్న తర్వాత కూడా స్నానం చేయకూడదని నిపుణులు అంటున్నారు. భోజనం తర్వాత, ఆహారాన్ని జీర్ణం చేసుకోవడానికి కడుపుకు ఎక్కువ శక్తి, సరైన శరీర ఉష్ణోగ్రత అవసరం. అంతేకాకుండా, ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి తిన్న తర్వాత స్నానం చేయడం మంచిది కాదు. దీనివల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. అందుకే నిపుణులు తిన్న గంట తర్వాత లేదా గంటన్నర తర్వాత మాత్రమే స్నానం చేయాలని అంటున్నారు.

# సాయంత్రం 7 లోపు భోజనం ముగిస్తున్నారా..



మనగళం, : సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం కేవలం ఆహార అలవాటు మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన జీవనశైలికి దారితీసే శక్తివంతమైన ఆచారం. ఈ సమయంలో భోజనం చేయడం జీర్ణక్రియను మెరుగుపరచడం నుండి గుండె ఆరోగ్యాన్ని కాపాడడం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఆయుర్వేదం, ఆధునిక శాస్త్రీయ అధ్యయనాలు ఈ అలవాటును బలంగా సమర్థిస్తాయి, శరీర గడియారాన్ని సమతుల్యం చేస్తూ, మానసిక, శారీరక శ్రేయస్సును పెంచుతాయి. సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం ఆరోగ్యకరమైన జీవనశైలిలో ముఖ్యమైన అలవాటు. ఈ సమయంలో భోజనం చేయడం వల్ల శరీరం జీర్ణక్రియ, జీవక్రియ, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ ఆచారం ఆయుర్వేదం, ఆధునిక శాస్త్రీయ అధ్యయనాలలో ఎప్పటినుంచో ప్రాచుర్యం పొందింది. సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం జీర్ణక్రియను గణనీయంగా మెరుగుపరుస్తుంది. రాత్రి సమయంలో శరీరం జీవక్రియ రేటు తగ్గుతుంది, జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తి మందగిస్తుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, దీనివల్ల అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తవచ్చు. ముందుగానే భోజనం చేయడం ద్వారా శరీరం ఆహారాన్ని సమర్థవంతంగా జీర్ణం చేస్తుంది, పేగు ఆరోగ్యాన్ని పెంచుతుంది. ఆయుర్వేదం ప్రకారం, సూర్యాస్తమయం తర్వాత రెండు గంటలలోపు భోజనం పూర్తి చేయడం జీర్ణ వ్యవస్థకు అనుకూలం.



సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం బరువు నియంత్రణలో సహాయపడుతుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, శరీరం కేలరీలను శక్తిగా మార్చకుండా కొవ్వుగా నిల్వ చేస్తుంది, ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. అధ్యయనాల ప్రకారం, రాత్రి 7 గంటల్లోపు తేలికపాటి భోజనం చేసేవారిలో ఊబకాయం, ఇన్సులిన్ రెసిస్టెన్స్ ప్రమాదం తక్కువగా ఉంటుంది. ఈ అలవాటు జీవక్రియను సమతుల్యం చేస్తుంది, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది. రాత్రి 7 గంటల్లోపు భోజనం చేయడం నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, శరీరం జీర్ణక్రియపై దృష్టి పెడుతుంది, దీనివల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వంటి సమస్యలు కూడా రాత్రి నిద్రను భంగపరచవచ్చు. ముందుగానే భోజనం చేయడం ద్వారా శరీరం విశ్రాంతి స్థితిలోకి వెళ్తుంది, గాఢ నిద్రను ప్రోత్సహిస్తుంది. మంచి నిద్ర మానసిక ఆరోగ్యాన్ని, రోజువారీ శక్తిని పెంచుతుంది. సాయంత్రం 7 గంటల్లోపు భోజనం చేయడం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆలస్య భోజనం రక్తంలో షుగర్ స్థాయిలు, ట్రైగ్లిజరైడ్‌లను పెంచుతుంది, ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనాల ప్రకారం, రాత్రి 7 గంటల తర్వాత భోజనం చేసేవారిలో గుండె సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. ముందుగా భోజనం చేయడం రక్తపోటును నియంత్రిస్తుంది, కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది, గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

# నాన్ వెజ్ తినని వారికి అద్భుత వరం ఈ పండు..!



మనగళం, బంగారు రంగులో సువాసనలు వెదజల్లే పనస తొనలను ఎవరు ఇష్టపడరు చెప్పండి.. నిజానికిది సీజనల్ పండు. అందుకే డిమాండ్ కూడా కొంచెం ఎక్కువే. ఇది రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయని, మాంసానికి ప్రత్యామ్నాయంగా తినవచ్చని వైద్యులు సైతం చెబుతున్నారు. పనస పండులో ఆరోగ్యకరమైన పోషకాలు పుష్కలంటా ఉంటాయి. అందుకే వీటిని విరివిగా వినియోగిస్తారు. అనేక రకాల ఆహారాలలో కూడా ఉపయోగిస్తుంటారు. దీని వాసన ఆహార రుచిని రెట్టింపు చేస్తుంది. దీన్ని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, కాల్షియం, కార్బోహైడ్రేట్లు, ఎలక్ట్రోలైట్లు, ఐరన్, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇది ఇతర పండ్ల కంటే ఎక్కువ పోషకాలను కలిగి ఉంటుంది. పనస పండులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి డయాబెటిస్ వంటి వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. పనస పండు పోషకాలతో పాటు పొటాషియం, ఫైబర్‌ను అధికంగా కలిగి ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా సహాయపడుతుంది. పనస పండులో ఫైబర్, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. దాని విత్తనాలలోని ఈ సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. పనస పండులో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. పనసకాయను మితంగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. పనస పండు అధిక రక్తపోటును నియంత్రించడమే కాకుండా, గుండె సంబంధిత ఇతర ఆరోగ్య సమస్యలను కూడా నివారిస్తుంది. ఈ పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పనస పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, అజీర్ణం, మలబద్ధకం సమస్యలను క్రమంగా తొలగిస్తుంది. ఈ పండులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలో కనిపించే ఫ్రీ రాడికల్స్‌కు వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తాయి. అంతేకాకుండా శరీరంలో క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించడంలోనూ సహాయపడతాయి.

## ఉదయం నిద్రలేవగానే గ్లాసుడు గోరువెచ్చని నీళ్లు తాగితే..!



మనగళం, చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగాలని పదేపదే చెబుతుంటారు. నిజంగా.. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగడం ఓ మంచి అలవాటు. అందుకే చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఈ విషయాన్ని పదేపదే చెబుతుంటారు. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? అవును. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మన ఆరోగ్యంలో అనేక మార్పులు వస్తాయట. ఆయుర్వేదం నుంచి సైన్స్ వరకు ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరమని చెబుతుంది. ఉదయం పూట నిద్ర లేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. ఇది పేగు కండరాలను కూడా సడలిస్తుంది. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరం పూర్తిగా నిర్విషీకరణ చెందుతుంది. ఈ నీరు శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి, శరీరాన్ని లోపలి నుంచి శుద్ధి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది నిమ్మకాయ, తేనె కలిపి తాగుతారు. ఇది నిర్విషీకరణ ప్రక్రియకు మరింత సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే ఉదయం గోరువెచ్చని నీరు తాగడం మంచిది. ఇది శరీర జీవక్రియను పెంచుతుంది. కాబట్టి, కేలరీలు వేగంగా కరుగుతాయి. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుందని వైద్యులు అంటున్నారు. శరీరం చురుగ్గా ఉంటుంది కూడా. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది కండరాలపై ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరిచి మేలు చేస్తుంది. దాని ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. అంతేకాకుండా గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.

# ఐపిఎల్ వాయిదా : బిసిసిఐ



మనగళం, : ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-18 వారం రోజులు వాయిదా పడింది. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో టోర్నీ నిర్వహణకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐపిఎల్ మిగిలిన మ్యాచ్‌లను వారం రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ప్రకటించారు. 'ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ఫ్రాంచైజీలు ఆటగాళ్ల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశాయి. దీనిపై ఐపిఎల్ పాలక మండలిలో చర్చించాం. ప్రసారకర్తలు, స్పాన్సరర్లు, అభిమానుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నాం. మన సాయుధ బలగాల స్థైర్యం, సన్నద్ధతపై మాకు పూర్తి విశ్వాసం ఉన్నప్పటికీ.. అందరి అభిప్రాయాలను గౌరవించి ఈ నిర్ణయం తీసుకున్నాం' అని ఐపిఎల్ తమ 'ఎక్స్' ఖాతాలో రాసుకొచ్చింది. ఆటగాళ్ల భద్రత విషయంలో రాజీ పడకూడదనే ఉద్దేశంతో టోర్నీని కొంతకాలం వాయిదా వేసినట్లు బిసిసిఐ అధికారులు పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం లక్నో వేదికగా లక్నో-బెంగళూరు జట్ల మధ్య ఏకనా స్టేడియంలో మ్యాచ్ జరగాల్సి ఉంది. ధర్మశాల వేదికగా ఢిల్లీ-పంజాబ్ జట్ల మధ్య గురువారం జరగాల్సిన మ్యాచ్ కూడా అర్ధాంతరంగా నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇక ఈ సీజన్‌లో ఇంకా 12 లీగ్ మ్యాచులు, రెండు క్వాలిఫయర్లు, ఒక ఎలిమినేటర్, మే 25న కోల్‌కతా వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉన్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 57 లీగ్ మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఇంకా 16 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ఐపిఎల్ టోర్నమెంట్‌ను వారంరోజులు వాయిదా వేయడాన్ని అన్ని ఫ్రాంచైజీలు మద్దతు తెలిపాయి. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ సహా పలు ఫ్రాంచైజీలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఈ వారం రోజుల్లో జరిగే మ్యాచ్‌ల టికెట్ డబ్బులను వాపస్ ఇస్తామని ఆయా ఫ్రాంచైజీలు 'ఎక్స్' వేదికగా వెల్లడించాయి. మే 10న (శనివారం) ఉప్పల్ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడాల్సి ఉంది. దీంతో ఆ మ్యాచ్ టికెట్లు కొన్నవాళ్లకు డబ్బులు రీఫండ్ చేస్తాం' అని ఆరెంజ్ ఆర్మీ తన పోస్ట్‌లో రాసుకొచ్చింది. అలాగే లక్నో-బెంగళూరు మధ్య లక్నోలోని ఏక్నా స్టేడియంలో శుక్రవారం జరగాల్సిన మ్యాచ్‌కు సంబంధించి తిరిగి ఇచ్చేస్తామని ఆ ఫ్రాంచైజీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది.

# త్రివిధ దళాలకు క్రీడాకారుల సంఘీభావం!



మనగళం, అపరేషన్ సిందూర్ తర్వాత భారత్‌పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య తీవ్ర యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో భారత క్రీడాలోకం త్రివిధ దళాలకు మద్దతుగా నిలిచింది. దేశ ప్రజల సంరక్షణ కోసం శ్రమిస్తున్న భద్రత దళాలకు పలువురు క్రీడాకారులు మద్దతుగా నిలిచారు. సైన్యం సేవలను కొనియాడుతూ పలువురు స్టార్ క్రీడాకారులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. తామంతా సైన్యం వెంటే ఉన్నట్టు తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను సయితం లెక్క పెట్టకుండా సరిహద్దుల్లో పోరాడుతున్న మన సైనికులకు సెల్యూట్ అంటూ కోహ్లి పోస్ట్ చేశాడు. క్లిష్ట సమయంలో అనుక్షణం దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న మన సైనికులకు అందరు మద్దతుగా నిలవాలని, వారిలో కొత్త ధైర్యాన్ని నింపాలని కోరాడు. దేశ సంరక్షణలో భాగంగా మన సైన్యం తీసుకునే ప్రతీ నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని టీమిండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ పేర్కొన్నాడు. మన దేశ గౌరవాన్ని పెంచడంలో సైనికులు ఎప్పుడూ ముందుంటారని వారి సేవలను కొనియాడాడు. మీ ధైర్యం, క్రమశిక్షణ, త్యాగమే జాతికి బలమని భారత బ్యాడ్మింటన్ స్టార్ పి.వి.సింధు పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ వంటి పరిస్థితుల వేళ మన త్రివర్ణ పతకాన్ని ఎగురవేసిన మీ ధైర్యాన్ని, నిస్వార్ధ సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకుంటామని సింధు తెలిపింది. వీరేంద్ర సెహ్వాగ్, హర్భజన్ సింగ్, సౌరభ్ గంగూలీ, కైఫ్, అశ్విన్, యువరాజ్, ఇర్ఫాన్ పఠాన్ తదితర క్రికెటర్లు సయితం సైనికులకు సెల్యూట్ చేస్తూ పోస్టులు పెట్టారు.

# సెమీస్‌కు ఆయుశ్, ఉన్నతి



మనగళం, తైపీ ఓపెన్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ సెమీఫైనల్లోకి ఆయుశ్ శెట్టి, ఉన్నతి హుడా దూసుకెళ్లారు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్‌లో ఆయుశ్ శెట్టి 16-21, 21-19, 21-14తో బి.యంగ్(కెనడా)పై చెమటోడ్చి నెగ్గాడు. ముఖ్యంగా రెండో గేమ్‌లో ఇరువురు షట్లర్లు ప్రతి పాయింట్ కోసం పోరాడారు. ఆ సెట్‌లో ఆయుశ్ చేజిక్కించుకొని.. మూడో గేమ్‌లో యంగ్‌కు ఆయుశ్ ముచ్చెమటలు పట్టించి ఆ గేమ్‌ను సునాయాసంగా చేజిక్కించుకున్నాడు. ఇక మహిళల సింగిల్స్‌లో ఉన్నతి ఉన్నతి హుడా కూడా సంచలనం నమోదు చేసింది. తనకంటే మెరుగైన ర్యాంక్‌లో ఉన్న తైపీకి చెందిన వై.యంగ్‌పై మూడుసెట్ల హెూరాహెూరీ పోరులో చిత్తు చేసింది. ఉత్కంఠభరితంగా సాగిన ఆ గేమ్‌లో ఉన్నతి 21-8తో తొలి గేమ్‌ను చేజిక్కించుకొని.. రెండో గేమ్‌లో పోరాటాపోటీగా తలపడి 19-21తో ఆ సెట్‌ను కోల్పోయింది. ఇక నిర్ణయాత్మక మూడో గేమ్‌లో 21-19తో చేజిక్కించుకొని సెమీస్‌కు చేరింది. సెమీస్‌లో ఉన్నతి జపాన్‌కు చెందిన మియాజాకితో తలపడనుంది.

# రికర్వులో సెమీస్‌కు దీపిక, పార్ధ్



మనగళం, ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-2 వ్యక్తిగత విభాగాల్లో దీపిక కుమారి, పార్ధ్ సలుంకే సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. శుక్రవారం జరిగిన మూడో రౌండ్ పోటీలో పార్ధ్ మూడు సార్లు ఒలింపిక్ ఛాంపియన్ కొరియాకు చెందిన కిమ్- జె-డియాక్‌ను చిత్తుచేశాడు. తొలిరౌండ్‌లో ఏకంగా మాజీ ఒలింపిక్, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ మాటే గజోజ్(టర్కీ)ను షూట్-ఆఫ్‌లో ఓడించిన పార్ధ్%ా% ఆదివారం జరిగే వ్యక్తిగత సెమీస్‌లో పార్ధ్ కొరియాకే చెందిన పారిస్ ఒలింపిక్స్ ఛాంపియన్ కిమ్ పూజిన్‌తో తలపడతాడు. ఇక మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో దీపిక కుమారి పారిస్ ఒలింపిక్స్ టీమ్ రజత పతక విజేత, చైనాకు చెందిన లీ-జియామన్‌పై 6-2తో విజయం సాధించింది. ఆదివారం జరిగే ఫైనల్లో దీపిక కుమారి ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్, కొరియాకు చెందిన లిమ్-సిహియోన్‌తో అమీ తుమీ తేల్చుకోనుంది. ఇక మిక్స్‌డ్ విభాగం సెమీఫైనల్లో అభిషేక్ వర్మ-మధుర ధమన్‌గోంకర్ 156-158పాయింట్ల తేడాతో బ్రిటన్ జంట చేతిలో ఓటమిపాలయ్యారు. శనివారం జరిగే కాంస్య పతక పోరులో వీరు మలేషియాకు చెందిన ఫాతిన్-మహ్మద్ జువైదితో తలపడ నున్నారు. ఇక కాంపౌండ్ టీమ్ ఫైనల్లో భారత పురుషుల, మహిళల జట్లు ఫైనల్లో మెక్సికో తలపడనున్నాయి.

# టెస్ట్ క్రికెట్ కోహ్లీ గుడ్‌బై?



మనగళం, టీం ఇండియా రన్ మెషీన్, కింగ్ విరాట్ కోహ్లీ ఫ్యాన్స్‌కి షాకింగ్ న్యూస్. టీం ఇండియా త్వరలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్న విషయం తెలిసిందే. అక్కడ అతిధ్య జట్టుతో భారత్ ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. అయితే ఇప్పటికే భారత జట్టుకు ఓ షాక్ తగిలింది. ఈ సిరీస్‌కి ముందే టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ ప్రకటించాడు. తాజాగా కింగ్ విరాట్ కోహ్లీ కూడా టెస్ట్‌ల నుంచి రిటైర్ అవ్వాలనే యోచనలో ఉన్నట్లు క్రికెట్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని అతను బిసిసిఐతో చెప్పినట్లు సమాచారం. ఇంగ్లండ్ పర్యటన భారత జట్టుకు ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఇప్పటికే రోహిత్ శర్మ రిటైర్ అవ్వడం జట్టుపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఇప్పుడు విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయితే జట్టు మిడిలార్డర్ చాలా బలహీనం అవుతుంది. దీంతో విరాట్ రిటైర్‌మెంట్ నిర్ణయం గురించి పునరాలోచించుకోవాలని బిసిసిఐ అతన్ని కోరినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మరి కోహ్లీ తన నిర్ణయాన్ని మార్చుకుంటాడో.. లేదో వేచి చూడాల్సిందే.

# భయాందోళనలో విదేశీ క్రికెటర్లు?



మనగళం,భారత్‌పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఐపిఎల్‌లో వివిధ జట్లకు ప్రాతినిథ్యం వహిస్తున్న విదేశీ క్రికెటర్లలో ఆందోళన నెలకొంది. దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బిసిసిఐ ఇప్పటికే ఐపిఎల్‌ను వారం రోజుల పాటు వాయిదా వేసింది. ఇదిలావుంటే ఐపిఎల్‌లో ఆడేందుకు భారత్‌కు వచ్చిన విదేశీ క్రికెటర్లలో భయం వాతావరణం ఏర్పడింది. ఎప్పుడూ ఏ జరుతుందోనని భయపడుతున్నారు. ఈ సీజన్‌లో ఆస్ట్రేలియాకు చెందని ఎక్కువ మంది క్రికెటర్లు వివిధ జట్ల తరుపున ఆడుతున్నారు. ప్యాట్ కమిన్స్, హాజిల్‌వుడ్, ఆడమ్ జంపా, టిమ్ డేవిడ్, ట్రావిస్ హెడ్, స్టార్క్, స్టోయినిస్ తదితర ఆస్ట్రేలియా ఆటగాళ్లు వివిధ జట్లకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అంతేగాక ఇంగ్లండ్, సౌతాఫ్రికా, వెస్టిండీస్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, శ్రీలంక దేశాలకు చెందిన క్రికెటర్లు కూడా ఐపిఎల్‌లో ఆడుతున్నారు. ప్రస్తుతం వీరందరిలో భయం నెలకొంది. సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి వెళ్లి పోవాలనే ఆలోచనలో వీరున్నట్టు తెలుస్తోంది. కాగా, బిసిసిఐ టోర్నమెంట్‌ను వారం రోజుల పాటు వాయిదా వేసిన నేపథ్యంలో విదేశీ క్రికెటర్లు తమ తమ దేశాలకు వెళ్లిపోతారా లేకుంటే భారత్‌లోనే ఉంటారా అనే దానిపై స్పష్టత రావడం లేదు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310